క్లుప్తంగా

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఉంగుటూరులో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: ప్రలోభాలకు తావివ్వకుండా ఓటు హక్కును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. ఉంగుటూరులో సోమవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలన్నారు. దేశ ప్రగతిని నిర్దేశించేది ఓటు అని, ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల డీటీ పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు, ఉపాధ్యాయలు, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

గాలాయగూడెంలో భూ సర్వే



భూ సర్వే చేస్తున్న అధికారులు

దెందులూరు: గాలాయగూడెంలో జగనన్న భూ సర్వే కార్యక్రమాన్ని మండల సర్వేయర్ రమణారావు, వీఆర్ఓ విష్ణు, మండలంలో సర్వేయర్లు చేశారు. గాలాయగూడెం రోడ్డు నుంచి శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయం వరకు రోడ్డు మార్గం పక్కన స్థలం సరిహద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కమిటీ నాయకులు అంబటి లక్ష్మణరావు, ఘంటా సుబ్బారావు, పూజారి శ్రీనివాసరావు, పెద్దిశెట్టి బసవయ్య, ఇతర సభ్యులు ఉన్నారు.

మంత్రి బొత్సను పరామర్శించిన ఎమ్మెల్యే కొఠారు



మంత్రి బొత్సను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను సోమవారం ఆయన నివాసంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, నార్త్ అమెరికా ఏపీ ప్రత్యేక ప్రతినిధి కడప రత్నాకర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్యం, శస్త్ర చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

చిరస్మరణీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్



అంకన్నగూడెంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నాయకులు

పెదవేగి : అన్ని వర్గాలను ఆదుకున్న మహానుభావుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిరస్మరణీయుడని అంకన్నగూడెం ఎంపీటీసీ సభ్యుడు పిల్లి రామకృష్ణ అన్నారు. సోమవారం పెదవేగి మండలం అంకన్నగూడెంలో ఎంపీటీసీ పిల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద దళితవాడలో ఏర్పాటుచేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎంపీటీసీ, గ్రామ పెద్దల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం గ్రామ పెద్దలు, యువకులు విగ్రహ దాత ఎంపీటీసీ పిల్లి రామకృష్ణను ఘనంగా సన్మానించారు. పిల్లి వీరాస్వామి, ఎంపీటీసీ, విప్ పిల్లి రామకృష్ణ, గ్రామ పెద్దలు, అంబేడ్కర్ కమిటీ, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల విద్యార్థులు ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో సత్తా చాటారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నత్తానియేలు అన్నారు. సోమవారం ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో ప్రతిభచూపిన క్రీడాకారులను అభినందించారు. వాలీబాల్‌లో జీ గౌతమి, టీ తులసి, పీ రమణి మూడో స్థానం సాధించారు. కబడ్డీలో ఎం.గుణవతి, డి.భవాని ప్రథమస్థానం, ఖోఖోలో వెన్నెల, రాజేశ్వరి, గంగా భవాని ప్రథమ స్థానం, ఖోఖో బాలుర విభాగంలో సతీష్ మూడో స్థానం, టేబుల్ టెన్నిస్‌లో బాలుర విభాగంలో సందీప్, సురేంద్ర మొదటి స్థానం, వెయిట్ లిఫ్టింగ్‌లో బాలికలు రెండో స్థానం సాధించారని తెలిపారు. విజేతలకు అందించిన షీల్డ్స్, మెడల్స్‌ను కళాశాలలో ప్రదర్శించారు. అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

సీఎం జగనన్నకు మెండుగా ప్రజల ఆశీస్సులు



పెదపాడు: వీరమ్మకుంటలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఉంగుటూరు: రావులపర్రులో సంక్షేమ పథకాల వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

పెదపాడు: ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉన్న వైఎస్ జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపడతారని ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలంలోని వీరమ్మకుంట గ్రామ సచివాలయం వద్ద పల్లె పిలుస్తోంది, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయం పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను తెలిపే సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేసి కుటుంబాలను బలోపేతం చేసిన ముఖ్యమంత్రి జగన్ పాలనను గుర్తుపెట్టుకోవాలని సూచించారు. వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని కోరారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమ పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ మరడాన చంటిబాబు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేనిగోపీ చంద్ర దుర్గాప్రసాద్ ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూడి అప్పలస్వామి విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, స్థానిక నాయకులు దాసరి పెదబాబు, గుణుపూరు మహేష్, పూడి రంగస్వారావు, బత్తుల ఏసురాజు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత

ఉంగుటూరు: సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు సీఎంగా కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం ఉంగుటూరు మండలం రావులపర్రు గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రావులపర్రు గ్రామానికి సంక్షేమం అభివృద్ధి రూ.15 కోట్ల రూపాయల నిధులతో నిర్వహించామన్నారు. కార్యక్రమంలో భాగంగా సంక్షేమం అభివృద్ధిని తెలిపే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సంక్షేమ పాలన నిరంతరాయంగా కొనసాగాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్నే కొనసాగాలని వారు అన్నారు. అనంతరం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ పైడి వెంకటరమణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు గాది వెంకటరమణ, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మౌలా కళ్యాణి, వైసీపీ నాయకులు తాతారావు, బొడిగడ్డ శివకుమార్, ముఖ్య అతిథులుగా ఉంగుటూరు మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు, చేబ్రోలు సొసైటీ అధ్యక్షుడు ఎలిసెట్టి పాపారావు బాబ్జి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు పుప్పాల గోపి, ఉంగుటూరు మండల బీసీ సెల్ కన్వీనర్ గాడి వెంకటరమణ, ఇబ్బా ముత్యాలరావు, డి.తాతారావు, టి.రాజ్‌కుమార్, డి.నరసింహమూర్తి, బి.శివ, ఎం.సురేష్, సీహెచ్ నారాయణరావు, ఎం.నరేష్, టి.నరేష్ పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థను రూపుమాపిన సీఎం వైఎస్ జగన్



స్కీం వర్కర్ల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాజారావు, అధ్యక్షుడు రాయుడు శ్రీనివాస్

భీమడోలు: అన్ని రంగాల్లో దళారీ వ్యవస్థను రూపుమాపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని సీపీడబ్ల్యూఎస్ స్కీం వర్కర్స్ యూనియర్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వినుకొండ రాజారావు కోరారు. భీమడోలు సీపీడబ్ల్యూ స్కీం వద్ద సోమవారం వివిధ క్యాడర్లలో పని చేస్తున్న వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీడబ్ల్యూ స్కీం సిబ్బందిని ఆప్కాస్‌లో చేర్చి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు రాయుడు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వినుకొండ రాజారావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించారన్నారు. రాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం జనవరి 6న విజయవాడలో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు రాజారావును వర్కర్లు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర జాయింట్ కార్యదర్శి ఎస్.మల్లికార్జున్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, కోశాధికారి శ్యామ్, ఆనంద్‌బాబు, ఏ.సతీష్, జి.రవి పాల్గొన్నారు.

ఆపదలో అండగా ఉంటా

పెదవేగి : ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికీ అండగా నిలుస్తానని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న వారి కుటుంబాలను ఆయా గ్రామాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే సోమవారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పెదవేగి మండలం కూచింపూడికి చెందిన దేవరపల్లి చిన్నబాబుని పరామర్శించిన ఎమ్మెల్యే, ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెదవేగిమండలం ముండూరుకి చెందిన గెద్దం మరియమ్మ ఇటీవల మరణించగా ఆమె ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి అబ్బయ్యచౌదరి ఆర్థిక సహాయం అందజేశారు. పెదవేగి మండలం ముండూరుకి చెందిన పోలేపల్లి రాజేశ్వరి ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కూచింపూడిలో చిన్నబాబుకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కొఠారు, నాయకులు

జగనన్న ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో సరికొత్త రికార్డు

దెందులూరు: రాష్ట్ర చరిత్రలో జగనన్న ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో సరికొత్త రికార్డు సృష్టించిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సోమవారం దెందులూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలోనే 6.32లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు తాజాగా గ్రూప్- 1, 2 నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఇచ్చిన ఉద్యోగాల్లో కేవలం 34వేలు మాత్రమేనన్నారు. గొప్ప నాయకుడిగా జగనన్న చరిత్రలో నిలుస్తారని ఎమ్మెల్యే అన్నారు.

ముమ్మరంగా పంట నష్టం అంచనాల సర్వే

భీమడోలు: మిచాంగ్ తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. తుపాను కారణంగా పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న పంటకు నష్ట పరిహారం అందించేందుకు నష్ట అంచనాలను వేయాలని ప్రభుత్వం అధికార యాంత్రాంగాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సచివాలయాల పరిధిలో పంట నష్టం ప్రాథమిక అంచాలను నమోదు చేసేందుకు వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు వ్యవసాయ క్షేత్రాలు బాట పట్టారు. నష్ట అంచనాలపై ముమ్మర సర్వే చేపడుతున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో భారీ వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే ప్రాథమిక సర్వే పనిలో సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం హెక్టార్‌కు రూ.17వేల నష్టపరిహారాన్ని ప్రకటించింది. భీమడోలు వ్యవసాయాధికారిణి ఎస్‌పీవీ ఉషారాణి ఆధ్వర్యంలో మండలంలోని 13 సచివాలయాల పరిధిలోని వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలు పొలాల వద్దకు వెళ్లి పంట నష్ట అంచనాలను వేస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని సంబంధిత అధికారులు అంటున్నారు. మండలంలో ఇప్పటి వరకు నిర్వహించిన సర్వేలో 582 మంది రైతులకు చెందిన 1,200 ఎకరాల్లోని వరి పంటకు నష్టం వాటిల్లినట్లు గుర్తించామని ఏవో పేర్కొన్నారు. భీమడోలులో 334 ఎకరాలు, పూళ్లలో 278 ఎకరాలు, గుండుగొలనులో 78 ఎకరాలు, దుద్దేపూడిలో 105 ఎకరాలు, అంబర్‌పేటలో 76 ఎకరాలు పంట దెబ్బతిందని సిబ్బంది నివేదికలు తయారు చేసారు. పంట నేలవారి గింజలు మొలకెత్తినవి, వర్షం నీటిలో నానిన ధాన్యాన్ని ఇతర నష్టాలను పరిగణనలోకి తీసుకుని నష్టం అంచనాలు వేస్తున్నామని సంబంధిత అధికారులు చెబుతున్నారు.



సూరప్పగూడెంలో పంట నష్టం సర్వే చేస్తున్న ఏవో ఉషారాణి, వీఆర్వో, వీఏఏలు

ఆడుదాం ఆంధ్రకు 3,144 మంది రిజిస్ట్రేషన్

నిడమర్రు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రకు మండలంలోని 12 సచివాలయాల నుంచి 3,144 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు జెడ్పీటీసీ కోడే కాశి తెలిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామ సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ ఏర్పాట్లను జెడ్పీటీసీ కోడే కాశి పరిశీలించి మాట్లాడారు. ఈ టోర్నమెంట్‌లో రూ.12 కోట్ల నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన క్రీడా పరికరాలను కాశి పరిశీలించి సచివాలయ సిబ్బందికి, ఆయా గ్రామాల సర్పంచ్‌లకు తగిన సూచనలు చేశారు.



క్రీడా సామగ్రిని సర్పంచ్ ముగ్గళ్ల యాకోబుకు అందిస్తున్న జెడ్పీటీసీ కోడే కాశి

వైభవంగా మల్లేశ్వరునికి అన్నాభిషేకం

భీమడోలు: కార్తీక మాసంలో వచ్చే మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం శివాలయాల్లో అన్నాభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. గుండుగొలనులోని పార్వతీ సమేత భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి, భీమడోలులోని పార్వతీ సమేత భీమేశ్వర స్వామి, పోలసానిపల్లిలోని పార్వతీ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి, అంబర్‌పేటలోని పార్వతీ సమేత ఉమారామలింగేశ్వర స్వామి వారు, , పూళ్లలో సకలేశ్వర స్వామి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీకమాసంలోని శివునికి ప్రీతికరమైన సోమవారంతో పాటు మాస శివరాత్రి పండుగను భక్తులు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాల వద్ద క్యూ కట్టారు. ఆలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు చేసారు. గుండుగొలనులోని శ్రీపార్వతీ సమేత భ్రమరాంబికా మల్లేశరశ్వర ఆలయంలో భక్తులు 200 కేజీల అన్నం తయారీ చేసి నైవేద్యంగా సమర్పించి స్వామి వారికి శాంతి పూజలు చేసారు. భీమడోలు శివాలయంలో ఆలయ పూజారి కాళ్లకూరి ఉమాశంకర్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారిని అన్నాభిషేక పూజలు చేసారు. రాత్రి ఆకాశ దీపం వేడుక కన్నుల వేడుకగా నిర్వహించారు.

ఘనంగా కార్తీక పూజలు

పెదపాడు: పెదపాడులోని గంగా పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులు బారులు తీరారు. ఆఖరి సోమవారం కావడంతో పెదపాడు, సత్యవోలు, కొణికి, సకలకొత్తపలి, నాయుడుగూడెం, గుడిపాడు, వడ్డిగూడెం గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని అర్చనలు అభిషేకాలు నిర్విహించారు. ఈకార్యక్రమంలో కోటి వత్తులతో దీపాలు వెళిగించారు. ఈకార్యక్రమంలో భక్తులు లింగాకారంలో, శూలం ఆకారంలోని దీపాలను వెలిగించారు. పెదపాడులోని గండిచెరువు గంగానమ్మ ఆలయం వద్ద సహస్ర దీపోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గుండుగొలనులో భ్రమరాంబికా మల్లేశ్వర స్వామికి అన్నాభిషేక పూజ చేస్తున్న పూజారులు



గుండుగొలనులో అన్నాన్ని స్వామి వారికి నైవేద్యంగా సమర్పించేందుకు వస్తున్న భక్తులు, పూజారులు

అంతిర్వేది సేవలు అభినందనీయం



అంతిర్వేదిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు, గ్రామ పెద్దలు

నిడమర్రు: ఉమా మార్కొండేశ్వరస్వామి ఆలయ చైర్మన్, రైతు భరోసా కేంద్రం చైర్మన్ అల్లుమోలు నరసింహమూర్తి (అంతిర్వేది) సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బువ్వనపల్లి ఉమా మార్కొండేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆ ఆలయ చైర్మన్ అంతిర్వేదికి గ్రామస్తులు పౌర సన్మానం ఘనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ సత్యనారాయణపురంలోని ప్రాథమిక పాఠశాల, సత్య కనకదుర్గ, శివాలయాల అభివృద్ధికి అంతిర్వేది చేసిన కృషిని గ్రామస్తులు గుర్తించి ఆయనను సత్కరించడం అభినందనీయమన్నారు. అనంతరం అంతిర్వేదిని ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ నేతలు పుప్పాల చినబాబు, కన్నబాబులు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, ఉప సర్పంచ్ వెల్లంకి నరేష్, ఉప్పల కాశి, చీకట్ల కృష్ణ, అలుమోలు అబ్బెళ్ల, కోడూరి త్రిమూర్తులు, అలుమోలు రాధాకృష్ణ, పెరుకుల సత్తిబాబు, అలుమోలు ఏసు తదితరులున్నారు.

ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలి

పెదవేగి : దివ్యాంగుల జీవితాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలని పెదవేగి ఎంఈఓ సీహెచ్ బుద్ధవాస్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెదవేగి ఎంపీపీ మెయిన్ స్కూల్ భవిత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ 1 పెదవేగి సీహెచ్ బుధవాస్ మాట్లాడుతూ దివ్యాంగులందరికీ ప్రభుత్వం విద్య, వైద్య ఉపాధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పెదవేగి మెయిన్ స్కూల్ హెచ్ఎం టి. మాధవి వాటర్ బాటిళ్లు, ఎంపీపీ ఎస్ జగన్నాథపురం టీచర్ టి. మమతా టిఫిన్ బాక్సులు, మహాలక్ష్మి ప్రైవుడ్ ఇండస్ట్రీస్ వారు పి కన్నబాబు క్రీడా సామగ్రి, డ్రాయింగ్ బుక్స్ అందజేశారు. ఎంపీపీ ఎస్ జోగన్నపాలెం హెచ్ఎం సునీత టీచర్ దివ్యాంగులకు మిఠాయిలు అందజేశారు. ఉపాధ్యాయులు కె. మల్లేశ్వరి, టి.మాధవి, టి మమత, ఐఈఆర్‌టీలు ఎం విజయలక్ష్మి, కె సోమరాజు, దివ్యాంగులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంఈఓ బుద్ధవాస్, ఉపాధ్యాయులు

వికసిత భారత్ సంకల్పయాత్ర

ఉంగుటూరు: వికసిత భారత్ సంకల్ప యాత్ర ఏ.గోకవరంలో సోమవారం నిర్వహించారు. సర్పంచ్ మిద్దె సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కడప శోభారాణి, ఎంపీటీసీ సభ్యురాలు డాక్టర్ వర్మ పాల్గొన్నారు.

నవరత్నాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

- కోవిడ్ సమయంలోనూ ఆగని పథకాలు
- గుండుగొలనులో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: కోవిడ్ సమయంలోనూ ప్రజలకు కష్టం తెలియనివ్వకుండా దేశంలో మరెక్కడా అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని గుండుగొలనులో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో 221వ రోజైన సోమవారం రాత్రి నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలకు అనూహ్య స్పందన లభించింది. ఇంటింటికీ వెళ్లిన వెళ్లిన వాసుబాబు ప్రజల యోగాక్షేమాలు అడిగి తెలుసుకుని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నర ఏళ్లగా కుటుంబాలకు అందిన లబ్ధికి సంబంధించిన పత్రాలను అందించారు. బీసీ కాలనీ ఏరియాలో కొంతమంది విద్యార్థులు ఎమ్మెల్యే వాసుబాబు వద్దకు వచ్చి వారు ఎదుర్కొంటు సమస్యను వివరించారు. ప్రతి రోజు గుండుగొలను హైవేపై ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో తామంతా సమయానికి పాఠశాలలకు వెళ్లలేకపోతున్నామని తెలిపారు. తక్షణమే స్పందించిన వాసుబాబు ఆర్టీసీ ఆర్ఎంకు ఫోన్ చేసి గుండుగొలను హైవేపై ఉదయం వేళల్లో బస్సులు నిలుపుదల చేయాలని కోరగా సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అనంతరం వాసుబాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో సీఎం జగనన్న ఇచ్చిన హామీల్లో 99శాతం నెరవేర్చి ప్రజలందరి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పథకం ద్వారా పేదల సమస్యలు పరిష్కరించి వారి కలలు నెరవేర్చిందన్నారు. గ్రామంలోని 25 ఎకరాల భూమిని సేకరించి వెయ్యి మందికి ఇళ్ల స్థలాలు అందించగా ఇప్పటికే 250 మంది ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్నారన్నారు. గ్రామంలో ఏన్నో ఏళ్లగా ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి రూ.3కోట్లతో సబ్‌స్టేషన్‌ను నిర్మించామన్నారు ప్రభుత్వం మౌలిక వసతులు, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద పీట వేస్తుందన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలంతా వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జగన్ సేవాదళ్ నియోజకవర్గ కన్వీనర్ తుమ్మగుంట రంగ, ఎంపీటీసీ పొల్నాటి శ్రీను, జిల్లా నేత వగ్వాల అచ్యుతరామారావు, వార్డు సభ్యులు గొటికల మురళీ, నల్ల శంకర్, నంద్యాల సుబ్బరాజు, నల్ల శ్రీను, రామిశెట్టి శ్రీను, నత్తా నరసింహులు, నాగనబోయిన కృష్ణ, డొకల సుబ్రహ్మణ్యం, అంబటి నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



గుండుగొలను బీసీ కాలనీలో వృద్ధురాలికి పథకాలను వివరించి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు